దేవీ శరన్నవరాత్రోత్సవాలు



మధిర: బాలత్రిపుర సుందరీదేవి అవతారంలో దర్శనమిస్తున్న అమ్మవారు



వైరారూరల్: లక్ష్మీపురంలో..



సత్తుపల్లిరూరల్: సదాశివునిపేట శ్రీకామాక్షీ సమేత సదాశివలింగేశ్వర ఆలయంలో..

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. పలుగ్రామాల్లో ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో కొలువుదీరిన అమ్మవారు శ్రీబాలత్రిపుర సుందరీదేవిగా, స్వర్ణకవచ అలంకృత దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దీంతో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు జరపడంతో పాటు.. సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారికి చక్కెరపాయసం, పులిహోర నైవేద్యంగా పెట్టారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించనున్నట్లు ఉత్సవ కమిటీల నిర్వాహకులు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



మదిగొండ: ముత్తారం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో..



ఎర్రుపాలెం: బనిగండ్లపాడులో కుంకుమ పూజ చేస్తున్న భక్తులు



కల్లూరురూరల్: ఊరేగింపుగా బోనాలతో వెళ్తున్న మహిళలు



సత్తుపల్లిటౌన్: జవహర్‌నగర్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



చింతకాని: మత్కేపల్లి గ్రామంలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



ఏన్కూరులో..



కొణిజర్ల: గంగపాలెంలో..



కారేపల్లిలో..



తల్లాడలో బాలత్రిపుర సుందరీ దేవిగా..

డిజిటల్ కార్డుల సర్వే పరిశీలన



వైరాలోని 14వ వార్డులో సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ జైపాల్, అధికారులు



మధిరలో 17వ వార్డులో.. సర్వేను పర్యవేక్షిస్తున్న ఆర్డీఓ గణేష్



సత్తుపల్లిలో..

వైరా/ఏన్కూరు: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో పైలెట్ ప్రాజెక్టుగా జరుగుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను గురువారం మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మున్సిపల్ కమిషనర్ చింతల వేణు, తహసీల్దార్ కేవీ శ్రీనివాసరావు పరిశీలించారు. అంతకుముందు డీఎల్‌పీఓ రాంబాబు నిబంధలనకు అనుగుణంగా దరఖాస్తులోని అన్ని కాలమ్స్‌ను పూర్తి చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఏన్కూరులోని కొదండ రామాపురం తండాలో గురువారం కుటుంబ డిజిటల్ కార్డుల కోసం అధికారులు ఇంటింటి సర్వే ప్రారంభించారు. సర్వేను తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావు, ఎంపీడీఓ సకినాల రమేష్, ఎంపీఓ జీవీఎస్ నారాయణ పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దారెల్లి కోటయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

● మధిర/చింతకాని: మధిర పట్టణంలోని 17వ వార్డులో, చింతకానిలోని సీతంపేటలో గురువారం ప్రారంభించిన డిజిటల్ సర్వేను ఆర్డీఓ గణేష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ కార్డుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసిన మధిరలోని 17వ వార్డు, చింతకాని మండలం సీతంపేట గ్రామంలో ఉన్నటువంటి మొత్తం 430 కుటుంబాలను సర్వే చేసేందుకు మండల అధికారులతో నాలుగు బృందాలను ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనంతరాజు, ఎంపీడీఓ రామయ్య, మండల పంచాయతీ అధికారి పర్వీన్ ఖైజర్, డిప్యూటీ తహసీల్దార్ వీరభద్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

● సత్తుపల్లి/కల్లూరురూరల్: సత్తుపల్లి మున్సిపాలిటీలోని నాలుగు బృంధాలో 22వ వార్డులో డిజిటల్ సర్వే ప్రక్రియను చేపట్టాయి. తొలిరోజు 66 కుటుంబాలను సర్వే నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రేషన్‌కార్డుతో పాటు కుటుంబ సభ్యులు వివరాలు నమోదు చేశారు. ఈ సర్వే ప్రక్రియను కల్లూరు ఆర్డీఓ రాజేంద్రగౌడ్, తహసీల్దార్ యోగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, ఎంపీడీఓ ఆర్.చిన్ననాగేశ్వరరావు, ఎంపీఓ కృష్ణలు పర్యవేక్షించారు. అదే విధంగా కల్లూరు మండలంలోని వాచ్యనాయక్‌తండాలో తహసీల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఇద్దరు డిప్యూటీ తహసీల్దార్లు సర్వే నిర్వహిస్తుండగా.. కల్లూరు ఆర్డీఓ రాజేంద్రగౌడ్ పరిశీలించి సర్వే బృందాలకు పలు సూచనలు చేశారు.

మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలి



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

కల్లూరురూరల్: రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలకు రూ.10వేలు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఖమ్మంజిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అడహాక్ కమిటీ అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కల్లూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా చెరువులు, కుంటలు అలుగులు పడి చేపలు కొట్టుకుపోయాయన్నారు. ఖమ్మంజిల్లాలో 22.16 మత్స్య సహకార సంఘాల్లో 16,500 మంది మత్స్యకారులు సభ్యత్వం కలిగి ఉన్నారని వీరందరికీ ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలన్నారు. దసరా కానుకగా ప్రభుత్వం మత్స్యకారులకు చేప పిల్లలను త్వరలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి పాటుపడుతున్నట్లు జిల్లా మంత్రులు, ఎమెల్యే రాగమయికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు నాగభూషణం, రామచంద్రరావు, వెంకయ్య, శ్రీనివాసరావు, మారేష్, ఆదినారాయణ, మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాలాభిషేకం..

కల్లూరురూరల్: ఖమ్మంజిల్లాలో మత్స్య సహకార సంఘ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కల్లూరులో గురువారం మత్స్యకారులు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, కల్లూరు మత్స్యసహకార సంఘం నాయకులు మారేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, రామచంద్రరావు, చిన్న సైదులు, మహిళా మత్స్యకార సభ్యులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పూజ సామగ్రి అందజేత



పూజ సామగ్రి, చీరలు అందిస్తున్న ఇమ్మడి తిరుపతిరావు

కారేపల్లి: కారేపల్లి శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద తొమ్మిది రోజుల పాటు నిర్వహించే పూజలకు అవసరమైన సామగ్రిని, చీరలను కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు అందజేశారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, యాకుబ్ అలీ, శ్రీను, రాంబాబు, ఆలయ కమిటీ చైర్మన్ నారాయణ, కోశాధికారి వెంకటేశ్వర్లు, ఇమ్మడి సీతారాములు, చెవుల లక్ష్మీ నారాయణ, కోటి తదితరులు పాల్గొన్నారు.

111 మంది భవానీ భక్తుల మాలధారణ

సత్తుపల్లిరూరల్: మండలంలోని బుగ్గపాడు శ్రీకనకదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో గురువారం గురుమాత యార్లగడ్డ సత్యవతి, యార్లగడ్డ దయానంద్(నందు) ఆధ్వర్యంలో 111 మంది భవానీ భక్తులు దుర్గాభవానీ నవరాత్రి దీక్షా మాలధారణ చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భవాని మాలధారులకు అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకుడు దయానంద్ తెలిపారు.

వరిపైరును పరిశీలించిన వ్యవసాయాధికారులు



పంటను పరిశీలిస్తున్న ఏడీఏ శ్రీనివాసరెడ్డి, ఏఓ, తదితరులు

తల్లాడ: మండలంలోని మిట్టపల్లి, నూతనకల్, వెంగన్నపేట గ్రామాల్లో గురువారం వరి పైర్లలో తెగుళ్లను వ్యవసాయాధికారులు పరిశీలించారు. సత్తుపల్లి ఏడీఏ వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తల్లాడ వ్యవసాయాధికారి ఎండి.తాజుద్దీన్, వ్యవసాయ విస్తరణాధికారి ఆర్.త్రివేణి వరి పైరును పరిశీలించి.. వరిలో అగ్గి తెగులు, ఎండాకు తెగులు, సుడి దోమ ఆశించిందని, వాటి నివారణకు సంబంధిత ఏఓల సూచనల మేరకు తగు మందులు వాడాలన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

వేంసూరు: అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరలో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. గురువారం మండలంలోని చిన్నమల్లెల పంచాయతీ నాయకులగూడెంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్ని కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుటుంబ సంఖ్యను నిర్ధారించేందుకు ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే జరుగుతుందని, సర్వే పూర్తైన తరువాత ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమలు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం, పేదలు, రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీలుగా గెలిపించాలని కోరారు. అనంతరం బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సోమిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు కాసరి చంద్రశేఖర్‌రెడ్డి, అట్లూరి సత్యనారాయణరెడ్డి, గడిపర్తి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, ఎండీ పైజుద్దీన్, కారుమంచి ప్రసాద్, రావుల పుల్లారావు, తుమ్మూరు రామిరెడ్డి, కుక్కపల్లి శ్రీనివాసరావు, ఎండీ పక్రుద్దీన్, రామాచారి, కోట సత్యనారాయణ, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమానికి రూ.లక్ష విరాళం



అయ్యప్పస్వామి భక్త బృందానికి నగదు అందజేస్తున్న నాగప్రసాద్

కల్లూరు: కల్లూరు అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి మండలంలోని లింగాల గ్రామానికి చెందిన దేవరపల్లి నాగప్రసాద్ కుమారుడు పట్టాబి రూ.లక్ష విరాళంగా అందించారు. గురువారం ఆ నగదును నాగప్రసాద్ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ అయ్యప్ప ధర్మప్రచార డిస్టిక్ ప్రెసిడెంట్ కాటేపల్లి రజనీకాంత్, కాటేపల్లి కిరణ్‌కుమార్, చలువాది నగేష్, మోటమర్రి వేణు, మాదవ్, అప్పలనాయుడు, శ్రీనివాసరావు, సురేష్, మల్లాది బసవయ్య, వెంకటేశ్వరరావు, సురేష్‌లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాళి..

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని పాత కూరగాయల రోడ్డు కిరాణ దుకాణం నిర్వహిస్తున్న రాయల నారాయణరావు గురువారం గుండెపోటుతో మృతి చెందారు. సమచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ నారాయణరావు భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా.. కుటుంబ సభ్యులు మృతుడి కళ్లను ఐబ్యాంకుకు డోనెట్ చేశారు. నివాళులర్పించిన వారిలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్‌కుమార్, వనమా విశ్వేశ్వరరావు, మిట్టపల్లి నాగి, దార్నా రాజశేఖర్ తదితరులున్నారు.

పిచ్చయ్య సేవలు మరువలేనివి

తల్లాడ: తెలంగాణ పోరాట యోధుడు నల్ల మోతు పిచ్చయ్య సేవలు మరువలేనివని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని పినపాకలో నిర్వహించిన పిచ్చయ్య వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిస్వార్థ జీవితాన్ని గడిపిన పిచ్చయ్య జీవితాన్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహారావు, నాయకులు మదార్ ఖాన్, వెంకటేశ్వర్లు, రాయప్ప, సత్యనారాయణ, పవన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగి మృతి

కల్లూరు: పశు సంవర్ధకశాఖలో విధులు నిర్వహించిన రిటైర్డ్ ఉద్యోగి మాజీ ఎంపీపీ జయలక్ష్మి భర్త వలసాల నరసింహారావు గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మట్టా దయానంద్ ఫోన్‌లో కుటుంబ సభ్యులను పరామర్శించగా.. స్థానిక నాయకులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సత్యంబాబు, శ్రీను, మోహన్, వెంకటేశ్వరరావు, సుబ్బారావు, జానిమియా తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై పడిన చెట్లు తొలగింపు

చింతకాని: ఈదురు గాలులతో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి తిరుమలాపురం – తిమ్మినేనిపాలెం గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై విరిగి పడిన చెట్లను తిరుమలాపురం గ్రామ యువకులు గురువారం తొలగించారు. చెట్లు విరిగిపడటంతో ఇరు గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం నిలిచిపోయింది. దీనితో యువకులు చెట్లను తొలగించి ప్రజల ఇబ్బందులను తొలగించటంతో వారిని ఇరు గ్రామాల ప్రజలు అభినందించారు.

తహసీల్‌ను సందర్శించిన ఆర్డీఓ

బోనకల్: మండలంలోని తహసీల్‌ను ఆర్డీఓ గణేష్ గురువారం సందర్శించారు. రికార్డులను పరిశీలించి పెండింగ్ ఫైళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పీఓపీ ల్యాండ్స్, టీఎం 33 పెండింగ్ ఫైల్స్, పట్టాదారు పాసుపుస్తకాల పెండింగ్ తదితర అంశాలకు సంబంధించి రికార్డులను పరిశీలించి సత్వరమే వాటిని పరిష్కరించాలని తహసీల్దార్ పున్నం చందర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు లక్ష్మణ్‌నాయక్, రమాదేవి, యూడీసీ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

వణ్యప్రాణి వారోత్సవాల ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న అటవీ అధికారులు

తల్లాడ: తల్లాడ అటవీ రేంజ్ పరిధిలో గురువారం అటవీ క్షేత్ర అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. 70వ వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా తల్లాడ నుంచి వెంకటగిరి గూడూరు లోకవరం మీదుగా కల్లూరు వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడ అటవీ క్షేత్రంలో వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తల్లాడ ఫారెస్ట్ రేంజ్ అధికారి జి.ఉమ, అధికారులు పాల్గొన్నారు.

ఇందిరా డెయిరీపై శిక్షణ



బోనకల్‌లో శిక్షణ ఇస్తున్న అధికారులు

బోనకల్: బోనకల్‌లో ఇందిరా డెయిరీపై వీఓఏలు, పాల మిత్రలకు పశుపోషణ, పాల సేకరణపై గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పశుపోషణలో పాటించాల్సిన మెళుకువలు, పాల సేకరణలో పాటించాల్సిన పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీపీఎం (ఫైనాన్స్) శ్రీనివాసరెడ్డి, డీఎల్‌డీఏ కిషోర్, ఎంపీడీఓ రవి, డీపీఎం శ్రీనివాస్, డెయిరీ ఏపీఎం లక్ష్మణ్, ఎంఎస్ అధ్యక్షురాలు రేఖ, ఏపీఎం పద్మలత, సీసీలు వెంకటేశ్వర్లు, పుల్లయ్య, శ్రీనివాసరావు, ఝాన్సీ భాయి, శోభ, వీఓఏలు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి వాలీవాల్ పోటీలకు ఎంపిక



రాంచరణ్‌ను అభినందిస్తున్న యాజమాన్యం

వైరా: స్థానిక మధు విద్యాలయానికి చెందిన విద్యార్థి టి.రాంచరణ్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి అండర్ 14 విభాగంలో ఖమ్మం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. విద్యార్థి టి.రాంచరణ్‌ను చైర్మన్ వీరభద్రరావు, కార్యదర్శి ప్రసాద్, కరస్పాండెంట్ రంజిత్, కోశాధికారి నర్మదలు అభినందించారు.

దుప్పట్లు పంపిణీ

తల్లాడ: తల్లాడ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం అన్నారుగూడెంలో దుప్పట్లు పంపిణీ చేశారు. దొబ్బల అరవింద్ జన్మదినం సందర్భంగా అన్నారుగూడెం అంకమ్మ దేవాలయం వద్ద 35 మంది నిరుపేదలు, దివ్యాంగులకు దుప్పట్లు అందజేశారు. మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు, లయన్స్‌క్లబ్ డిస్టిక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు ఆంజనేయులు పాల్గొన్నారు.

రెండో రోజు బతుకమ్మ వేడుకలు



సత్తుపల్లి మున్సిపాలిటీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ బతుమ్మ సంబురాలను గురువారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలను పేర్చి బతుకమ్మలతో మహిళలు సాంప్రదాయబద్ధంగా ఊరేగింపుగా తరలివచ్చి బతుకమ్మ ఆడిపాడి.. నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిరూరల్: మిస్ట్ కళాశాలలో..



మధిరలోని భరత్ విద్యా సంస్థల్లో...



కొణిజర్ల: తనికెళ్లలోని గంగాలపాడు కాలనీలో..